



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 3 ఫిబ్రవరి 2025 12 పేజీలు







# ముగిసినా పదవికాలం..

# ప్రారంభమైన ఎన్నికల వేడి

- ఈ నెల 26తో ముగిసిన పురపాలక మండళ్ల పదవికాలం
- క్యాంపు రాజకీయాలను తలపిస్తున్న"పార్టీ"ల పండగ
- మాజీ కౌన్సిలర్లను గ్రిప్పులోకి తీసుకునేందుకు నాయకుల గాలం
- ఎక్కడికక్కడ ఫ్యామిలీ దావత్...
- కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపి కౌన్సిలర్లతో టచ్‌లో ఉంటున్న నాయకులు..
- వార్డుల్లో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్న మాజీ కౌన్సిలర్లు

**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

రాష్ట్రంలో ఈనెల 26వ తేదీన పురపాలక మండళ్ల పదవి కాలం ముగియడంతో అప్పుడే ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఓ పక్క కౌన్సిలర్లు తమ పదవి ముగిసిందని బాధపడుతుండగానే పార్టీల కీలక నాయకుల పిలుపుతో ఆ పాత కౌన్సిలర్లలో కొత్త జోష్ కనిపిస్తుందని అనుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల, మెట్‌పల్లిలో రెండు మునిసిపాలిటీలు ఉన్నాయి, ఇందులో కోరుట్లలో 33 మంది కౌన్సిలర్లు ఉండగా, అందులో కాంగ్రెస్ 21, బీఆర్ఎస్ 7, బీజేపి 3, ఎంఐఎం 2 లు ఉన్నారు. మెట్‌పల్లిలో 26 కౌన్సిలర్లు ఉండగా అందులో కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 16 , బీజేపిలో 4 ఉన్నారు.

2లో



## వసంత పంచమి వేడుకలకు ముస్తాబైన

# శ్రీ మహాశక్తి దేవాలయం

- చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాసరస్వతి అమ్మవారు
- చిన్నారుల అక్షరాభ్యాసానికి, పుస్తక పూజలకు శ్రీమహాశక్తి దేవాలయంలో ఏర్పాట్లు పూర్తి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం వసంత పంచమి వేడుకలకు (మిగతా 2లో)

## వ్యక్తి ముఖ్యం కాదు...

# పార్టీ ముఖ్యం

- ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా
- ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వ్యక్తి ముఖ్యం కాదు... పార్టీ ముఖ్యం అని... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి(మిగతా 2లో)




## రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న

# నిధులు తీసుకురాలేదు



- కేంద్ర బడ్జెట్ బీహార్ రాష్ట్ర బడ్జెట్‌గా కనపడుతోంది
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య జగిత్యాల**

రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు తీసుకు రాలేకపోయారని, కేంద్ర బడ్జెట్ బీహార్(మిగతా 2లో)

# ముగిసిన పదవి కాలం.... ప్రారంభమైన ఎన్నికల వేడి

**సూర్య, కోరుట్ల నియోజకవర్గం**

**- పాత కౌన్సిలర్లకు పార్టీ నాయకులు విందు, వినోదంతో గాలం**

ఇదిలా ఉండగా పదవికాలం ముగియటంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్,బీఆర్ ఎస్ తో పాటు బీజేపీ ముఖ్యనాయకులు రంగంలోకి దిగి కౌన్సిలర్లతో పాటు కొత్తగా పార్టీలో చేరేవారితో టచ్ లో ఉన్నట్టు తెలుస్తుంది,క్యాంపు రాజకీయాలను తలపించేలా వారికి పరిచయం ఉన్నవాళ్లతో ఆ పాత కౌన్సిలర్లను తమ పార్టీలోకి తీసుకునేందుకు ఇప్పటినుండే పావులు కదుపుతున్నట్టు తెలుస్తుంది..

**- గెలుపు గుర్రాలే టార్గెట్**

గత మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లలో వార్డులలో అభివృద్ధి ఎక్కువ చేసిన కౌన్సిలర్లకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వారిని వారి కుటుంబ సభ్యులతో ఫ్యామిలీ పార్టీ అరేంజ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఎన్నికలు వచ్చే సమయం వరకు వార్డుల్లోని ఓటర్లకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండేందుకు ఇప్పటినుండి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు, ఓ పక్క అధికార పార్టీ కాంగ్రెస్ మరో పక్క ప్రతిపక్ష పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు అతివేగంగా పావులు కదుపుతుండగా, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఎక్కడ చెక్ పెట్టాలా అనే కోణంలో ఉన్నట్టు తెలుస్తుంది.దీంతోపాటు బీజేపీ పార్టీ నాయకులు కూడా తమవంతు ప్రయత్నం వారు చేస్తున్నారు..

**- ప్రజలను ప్రసన్నం చేసుకుంటున్న నాయకులు**

పదవి కాలం ముగిసింది ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది కానీ కోరుట్ల మెట్పల్లి పట్టణంలోని వార్డుల్లో మాత్రం నాయకులు ప్రజలను ప్రసన్నం చేసుకుంటున్నారు, డ్రైనేజీ నీటి సమస్య విద్యుత్ సమస్య ఇలా ఏ సమస్య ఉన్న తమకు చెప్పాలని వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు,మంది మార్బలం ఎక్కువ చూపించుకుంటే ప్రధాన పార్టీలో టికెట్టు వస్తుందని భావిస్తున్న నాయకులు ఎన్నికల వాతావరణాన్ని ఏర్పాటు చేస్తున్నారు, ఓ పక్క ప్రత్యేక అధికారుల పాలన ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆ వార్డులలో తమకున్న పరిచయాలతో ముఖ్యంగా యువతను ఆకట్టుకునే దిశగా రంగంలోకి దిగారు.

**- కొంచెం ఇష్టంగా...కొంచెం కష్టంగా**

గతంలో కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచి ఓడిన నాయకులు పలు కారణాలతో వివిధ పార్టీలోకి మారారు, గత మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికారంలో బీఆర్ఎస్ పార్టీ ఉండగా, అధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీతో పోటీ చేసి గెలిచారు, కొందరు కాంగ్రెస్ పార్టీలోకి రాగా మరికొందరు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆశావహులు తమకు టికెట్టు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, మరోపక్క ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్ పార్టీ నుండి కూడా పెద్ద ఎత్తున టికెట్ కోసం పోటీ పడుతున్నట్టు తెలుస్తోంది, దీనిని క్యాష్ చేసుకునేందుకు ఇరుపార్టీల నాయకులు ఎత్తులకు పైఎత్తులు వేసి నాయకులను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తమ పార్టీలో ఉండి ఇతర పార్టీలకు వెళ్లిన వారి పట్ల కాస్త అసహనం ఉన్నప్పటికీ గెలిపే కీలకంగా మారడంతో కొంచెం కష్టమైనా ఇష్టంగానే భరించేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు.

**- రెండు పార్టీల్లో ముందస్తుగా "కట్ చిప్"**

రానున్న కార్యం గురువుకెరుకా అన్నట్టు,ప్రజల్లో తమ ముద్ర ఉండాలని ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.తమ పదవికాలం ముగిసిందని తాము పదవిలో ఉన్నప్పుడు తమకు ప్రజలు సహకరించారని చెపుతూనే రెండు పార్టీ నాయకుల దృష్టి ని ఆకర్షించేందుకు ప్రముఖ నాయకుల పేర్లతో కృతజ్ఞతలు తెలుతున్నారు.ఏ పార్టీలో సీటు వచ్చినా ఈ పోస్ట్ పనికి వస్తుందని వాళ్ల ఆలోచన కాబోలు.తమ తమ వార్డుల్లో యువకులతో పెద్ద ఎత్తున సోషల్ మీడియా ప్రచారం చేసుకుంటున్నారు. తాము పోటీ చేస్తామని తెలిసినా నాయకులు వార్డుల్లోని ప్రజలకు ఏ అవసరం వచ్చిన, చివరికి విద్యార్థులకు ఎలాంటి సర్టిఫికేట్ అవసరం ఉన్న ఎంఆర్ఓ ఆఫీస్ లో చుట్టూ తిరుగుతూ దగ్గరుండి మరి పని చేయించుకుని వస్తున్నారు, దీంతో ఇప్పుడు కాకపోతే మరి ఎప్పుడు దొరుకుతారు అన్నట్టు ప్రజలు కూడా పనిలో పనిగా పెండింగ్లో ఉన్న పనులన్నీ చేయించుకుంటున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు సంబంధించిన నాయకులు ఎప్పుడో వచ్చే మున్సిపాలిటీ ఎన్నికలకు ఇప్పుడే శ్రీకారం చుట్టి ఆట రసకందాయంలో పడేసారు. మరీ ఎవరికి ఏ పార్టీ నుండి టికెట్ వస్తుందో, ప్రజలు వారి నుండి ఎన్నికల వరకు ఎన్ని రకాల పని చేయించుకుంటారు వేసి చూడాలి. ?

# వ్యక్తి ముఖ్యం కాదు... పార్టీ ముఖ్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ఉంటానని వెల్లడించారు.. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు... ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని.. ఉచితంగా తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు... గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణ అయితే రాణించానో.. ఏదాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు... ఉత్తర తెలంగాణలో కరీంనగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని.. ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించానని.. సమస్యలు తన దృష్టికి వచ్చేయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు.. కాంగ్రెస్ కారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు... కరీంనగర్ వాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్ తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు.. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి కాశిరెడ్డి శ్రీనివాస్ శ్రావణ్ నాయక్ ముసిగంటి అనిల్, ఫహద్ గండి రవీందర్ వెన్నం రజిత రెడ్డి షబానా శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వసంత పంచమి వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి దేవాలయం

*(మొదటి పేజీ తరువాయి)*

ముస్తాబైంది. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి , చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారి కోవెలలో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం రోజున వసంత పంచమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు.

**కార్యక్రమముల వివరములు.**

- ఉదయం 4 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మూల మూర్తులకు అభిషేకం,
- ఉదయం 7 గంటలకు శ్రీ మహాసరస్వతి దేవి పూజ, అభిషేకం, కుంకుమార్చన,
- ఉదయం 8 గంటల నుండి విద్యార్థులచే సామూహిక పుస్తక పూజలు, అక్షర స్వీకారములను చేపట్టనున్నారు. శ్రీమహాదుర్గ, శ్రీమహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కలిసి ఒకే క్షేత్రంలో ఉండడంవల్ల గత ఏడాది కంటే ఈసారి మరింత సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. దేవాలయ ప్రాంగణం పూలతో అలంకరించారు. అమ్మవార్లను కూడా ప్రత్యేకంగా అలంకరించనున్నారు. భక్తులకు సరిపడా అమ్మవారి ప్రసాదాన్ని ప్రత్యేకంగా తయారు చేయించానున్నారు. చదువుల తల్లి సరస్వతి దేవి వసంత పంచమి రోజునే జన్మించిందని, అక్షరానికి అది దేవతైన సరస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా పూజించాలని, జీవితంలో అపారమైన విజయం, సంపద, శ్రేయస్సు కోసం జ్ఞానం అవసరమని, ఇందుకోసం వసంత పంచమి నాడు సరస్వతి అమ్మవారిని ఆరాధించడం వల్ల ఆమె అనుగ్రహాన్ని పొందవచ్చని శ్రీమహాశక్తి దేవాలయ అర్చకులు తెలిపారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్లకు కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు తీసుకు రాలేదు

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్ర బడ్జెట్ గా కనపడుతోంది అని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వికసిత భారత్ అంటూ ఉదరగొడుతూ నరేంద్ర మోడీ 10 ఏళ్లు ప్రధానిగా 2015 మార్చ్1 బడ్జెట్ నాటికి దేశ అప్పు 62 లక్షల కోట్లు అందగా పదేళ్ల లో ఎన్ డీ ఏ సాధించిన ప్రగతి 1,80,000కోట్లు అని ఎద్దేవ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసుకున్న బడ్జెట్ లో కేటాయింపులు లేవు. ఆర్మూర్ నుండి ఆదిలాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు చేస్తే ఢిల్లీ ప్రత్యామ్నాయ మార్గం అయితది.ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించకపోవడం తో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ అనే పదమే ఉచ్చరించకపోవడం తో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఉన్నదనే కనీసఆలోచన అయిన కేంద్రానికి ఉన్నదా అని అనుమానం వస్తుందన్నారు. రైతులను రుణ విముక్తులను చేసేందుకు యూ పీ ఏ హయాంలో జాతీయ స్థాయిలో రు.70 వేల కోట్లు మంజూరు చేసి, లక్ష రూపాయలు రుణమాఫీ చేసింది. తెలంగాణ రైతులను రుణ విముక్తులను చేసేందుకు 21 వేల కోట్లు కేటాయించింది. రైతులను రుణ విముక్తులను చేసిన రాష్ట్రానికి కనీసం సహకారం అందించాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా అని ప్రశ్నించారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ గెలుస్తాం అన్నారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పటి నుండి ఏ రాష్ట్రంలో ఎన్నికలు ఉంటే ఆ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అన్యాయం జరిగినా బీ ఆర్ ఎస్ ,బీజేపీ నోరు మెదపడం లేదు అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపుల్లో వివక్ష పై జగిత్యాల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 3న నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, జిల్లా లోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు గాజేం గి నందయ్యా, బండ శంకర్, దుర్గయ్య, కొత్త మోహన్, మున్నూర్ తదితరులు పాల్గొన్నారు

## ఈతకు వెళ్లి బాలుడు మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కందుగుల గ్రామం లోని అంకుసావలి కుంటలో ఆదివారం ఆరు గురు మైనర్ విద్యార్థులు ఈతకు వెళ్లగా అందులో ఒకరు మృతి చెందారు. గ్రామస్తుల కథనం ప్రకారం... కందుగుల గ్రామంలోని ఎస్సీ కాలనికి చెందిన మచ్చ వెంకట సాయి (13) తో పాటు మరో ఐదుగురు కలిసి కుంటలో ఈతకు వెళ్లారు. వీరిలో సాయి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు వసంత పంచమి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 3వ తేదీ సోమవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించు కొని హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట సమీపానగల సరస్వతి దేవి ఆలయంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి తిరునగరి తిరుమలేష్ తెలిపారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## మామిడాలపల్లిలో వైభవంగా రథోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం మామిడాలపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, ద్వార తోరణ, ధ్వజ స్థాపన, కుంభారాధన, నిత్యహోమం, మహానివేదన, తీర్థ ప్రసాదగోష్టి జరిగాయి. సాయంత్రం ఉత్సవ మూర్తులను రథంపై ఉంచి దేవాలయం చుటూ తిప్పారు. అనంతరం భక్తులు టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, అర్చకులు సంతోషాచార్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పుల్లారెడ్డి, భక్తులు, కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# సిరిసిల్ల చేనేత కళాకారునికి గౌరవ డాక్టరేట్

## - హరిప్రసాద్‌కు అరుదైన గౌరవం

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణానికి చెందిన చేనేత కళాకారుడు యెల్ది హరిప్రసాద్‌కు అరుదైన గౌరవం దక్కింది. తన అద్భుతమైన చేనేత కళతో ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించిన హరిప్రసాద్‌ను గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు. చేనేత రంగంలో హరిప్రసాద్ నైపుణ్యం, సృజనాత్మకతను గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆదివారం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. జీవితాంతం చేనేత కళను ప్రోత్సహించడానికి, ఈ రంగంలో మరిన్ని ఆవిష్కరణలు చేయడానికి తాను అందుకున్న గౌరవ డాక్టరేట్ మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని వెల్లడించారు. చేనేత రంగంలో గత 15




సంవత్సరాలుగా వెల్ది హరిప్రసాద్ అనేక అద్భుతాలు సృష్టిస్తున్నారు. అగ్గి పెట్టిలో ఇమిడి పట్టు చీర, దబ్బనంలో దూరే చీర లాంటి సృజనాత్మక చేనేత ఉత్పత్తులు సృష్టించిన హరి ప్రసాద్ జి20 లోగోను మగ్గంపై నేయడం ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ దృష్టిని సైతం ఆకర్షించారు. చేనేత రంగంలోనే కాకుండా సూక్ష్మ కళా రంగంలో సైతం హరిప్రసాద్ సిద్ధహస్తుడు. ఇతని చేతిలో రూపుదిద్దుకున్న వెదురుతో చేసిన సూక్ష్మ కళారూపాలు దేశంలోని ప్రముఖుల అందరి ఇళ్ళలో కొలువుదీరి ఉన్నాయి. వెదురు బొంగులతో అతి చిన్నగా హరిప్రసాద్ రూపొందించిన మర మగ్గం, చేనేత మగ్గం, రాట్నం లాంటి కళారూపాలను స్థానిక నాయకులు జాతీయ స్థాయి నేతలకు బహుమతులుగా అందించారు. మరో వైపు రాజన్న సిరిపట్టు అనే ప్రత్యేక బ్రాండ్ పట్టు చీరలకు హరిప్రసాదే ఆధ్యుడు. తన చేనేత పనితనంతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రత్యేక పట్టుచీరల బ్రాండ్ సృష్టించిన అద్భుత కళాకారుడు. ప్రస్తుతం చేనేత మగ్గంపై ఎలక్ట్రానిక్ జాకార్డ్‌ను ఉపయోగించి పట్టుచీరలపై ప్రముఖుల చిత్రాలను రూపొందిస్తూ ప్రశంశలను సైతం అందుకుంటున్నారు. సిరిసిల్ల పట్టణానికే గర్వకారణమైన హరిప్రసాద్ డాక్టరేట్ పొందడం పట్ల పలువురు ప్రముఖులు, చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఎల్లంపల్లి జలాలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ఎల్లంపల్లి నీటితో నింపడంతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఎల్లంపల్లి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూసరిగ్గా పదిరోజుల క్రితం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల ప్రారంభం కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ రుద్రంగి మండల కేంద్రానికి వచ్చిన రోజు ఈ ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు రైతుల ఇబ్బందులు తెలిసిన వాడిగా రైతులకు నీటి విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. వేసవి కాలం ప్రారంభం కాకముందే శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మోటార్ ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. రైతుల బోర్ బావులు, బావులు, పొలాలు భూగర్భ జలాలు ఎండిపోకుండా ముందస్తుగా నీటి విడుదల చేయడం జరుగుతుందని, ఆయా గ్రామాల్లో చెరువులు కుంటలు నింపడం జరుగుతుందని తెలిపారు. గతంలో రైతులు రోడ్డు ఎక్కితేనే నీరు



విడుదల చేసే పరిస్థితి ఉండేదని, కానీ నేడు రైతులకు రానున్న రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే నీరు విడుదల చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సంవత్సరంలో రైతులు అడగకుండానే నీటిని విడుదల చేయడం జరిగిందని, పది రోజుల క్రితం మోటర్ అన్ చేయడం జరిగిందన్నారు. ఫాజిల్ నగర్ చెరువు నేడు నిండి దిగువన మల్యాల, రుద్రంగి చెరువులకు నీళ్లు విడుదల చేయడం జరుగుతుందని, ఆనాడు పడవుబడ్డ మరిపల్లి రిజర్వాయర్, ఊర చెరువు, లచ్చంపేట తండా రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం చేయాలని అనేక అనేక ఆందోళనలు చేశామన్నారు. మరిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలు కోసం పడవు పడ్డా ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని, రైతులకు 13 నెలల్లో 61 వేల కోట్లపై చిలుకు వివిధ రూపాలలో అందజేయడం జరిగిందని, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు 10 వేలు ఆర్థిక సహాయం, రైతు బీమా వంటివి చేపట్టడం జరిగిందన్నారు. గతంలో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాసే పరిస్థితి ఉండేదని, నేడు అలా లేదు తేమ శాతం రాగానే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉంటుందని, గతంలో లాగా నాలాలపై కిలోల సంచికి 4 కిలోల దోపిడీ లేకుండా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మన ప్రాంతంలో లొంక చెరువు,ఆశిరెడ్డి పల్లె కొత్త చెరవు, సనుగుల ఎర్ర చెరువు పటేల్ చెరువులకు నీటిని అనుసంధానం చేయడం జరుగుతుందని, తద్వారా మన ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగి త్రాగునీటికి సాగునీటికి ఇలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉంటుందని స్పష్టం చేశారు.

# ఫిబ్రవరి 5న ఐటీఎఫ్ ఆవిర్భవ వేడుకలు

**సూర్య వేములవాడ**



ఈ నెల 5వ తేదీన వేములవాడలో ఐటీఎఫ్ ఆవిర్భవా వేడుకలు జరుగుతున్నాయని సంస్థ ఫౌండర్ మారం ప్రవీణ్ కుమార్ (పప్పీ) ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఎఫ్ సంస్థ స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేములవాడ బద్ది పోచమ్మకు రాష్ట్ర వ్యాప్తంగా వున్న యూట్యూబ్ మహిళ స్టార్‌లతో ఘనంగా బోనాలు సమర్పించి, కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకుంటమని తెలిపారు. ఈ కార్యక్రమం చాలా మంది స్వచ్ఛందంగా సహాయం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల బాధ్యులు మహ్మద్ రఫిక్, ప్రముఖ యూట్యూబ్ ఛానల్ ఓనర్స్ ఆర్టిస్టులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో రాష్టానికి అన్యాయం

## - ఇండియా ప్రజాబంద్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**సూర్య గంభీరావుపేట**




కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని ఇండియా ప్రజాబంధు పార్టీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలను అసంతృప్తికి గురి చేసిందన్నారు. నిర్మల సీతారామన్ తెలంగాణ పై ప్రేమ చూపట్టలేదని విమర్శించారు. బడ్జెట్ ప్రసంగంలో దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ వ్యాఖ్యలను వాడారని మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా అని ప్రశ్నించారు. ఇద్దరు కేంద్ర మంత్రులు రాష్ట్రానికి ఏలాంటి బడ్జెట్ తీసుకురాలేదని ఆరోపించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**




సిరిసిల్ల పట్టణంలోని 23వ వార్డులో బిజెపి నాయకులు వేముల సురేష్ ఆధ్వర్యంలో కపిల హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కపిల హాస్పిటల్ వారు వార్డు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, మురళి, ఆనంద్ శశి, నాగరాజు, సతీష్, రవి, సురేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో గుంత వాహనదారులకు చింత

**సూర్య బోయినపల్లి**



మండలములోని కొత్తపేట నుండి వెంకట్రావుపల్లి వెళ్లే రోడ్డులో గుంత ఏర్పడడంతో వెంటనే అధికారులు మరమ్మతులు చేపట్టాలని బిఆర్ఎస్ మండల యూత్ నాయకులు కట్ట గోవర్ధన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాత్రిలో ప్రయాణించే వాహనదారులు గమనించకపోవడం ఒక్కసారిగా వాహన వేగం సైతం కంట్రోల్ కాకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయి. అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై గుంతను పూడ్చాలని విజ్ఞప్తి చేశారు.

# గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి గ్రామ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిగా ఇటికల పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇటికల శ్రీనివాస్,కోశాధికారిగా దేవరాజు, కార్యవర్గభ్యులుగా రాజు, నరేందర్, అశోక్, మల్లేశం, మహేందర్, రవి, శంకర్, రమేష్, రాజనర్సులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాష్ట్ర ప్రభుత్వము ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రూ. 4,600 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థులను, తల్లిదండ్రులను,కాలేజీ యాజమాన్యాలను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు చదువుపై ఆసక్తి లేకుండా చేస్తుందని కళాశాల యజమాన్యం ఫీజులకై విద్యార్థులపై ఒత్తిడి చేయడంచే ఆవేదనకు గురవుతున్నారని కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కోసం పోరాడిన విద్యార్థులను అక్కున చేర్చుకోలేక విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని విద్యార్థుల సమస్యలపై కేటీఆర్ నాయకత్వంలో పోరాడుతమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ముగ్దాం అనిల్ గౌడ్, గాజుల మహేష్, శ్రీకాంత్, మల్యాల దేవరాజ, వసీం అక్రమ్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుల్లో క్రీడా భావాన్ని పెంపొందించడం శుభ పరిణామం

## - హెూరాహెూరీగా ముగిసిన ఆర్ సి ఎల్ క్రికెట్ పోటీలు

సూర్య, రాయికల్



యువకుల్లో క్రీడా భావాన్ని పెంపొందించడం శుభ పరిణామం కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలోని సాదే భీమ్ క్రీడా మైదానంలో రాయికల్ క్రికెట్ లీగ్ సీజన్ 3 ముగింపు కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది.ఫైనల్ మ్యాచ్ ఎద్దండి దివాకర్,కాటిపల్లి రాంరెడ్డి ఇరు జట్ల మధ్య ఉత్కంఠంగా జరిగిన పోటీలో కాటిపేల్లి రాంరెడ్డి టీం ఘనవిజయం సాధించింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని,యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడల వైపు మొగ్గుచూపాలని అన్నారు. పార్టీలకు అతీతంగా స్నేహభావం తో క్రీడలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని, పోటీల నిర్వహణకు కృషి చసిన దాతలకు ధన్య వాదాలు తెలిపారు.గెలుపు లక్ష్యంగా ఆడటం మంచిదని, కానీ రన్నరప్ లేనిది విజయం సాధ్యం కాదన్నారు. క్రీడలను అభివృద్ధి చేయడానికి ఆట స్థల గ్రౌండ్ లేకపోవడం బాధాకరమని,కళాశాలలో అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియం అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.రాయికల్ ఆటలకు కేద్రంగా నిలవడం శుభపరిణామం అని,ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు ఆర్ సిఎల్ మ్యాచ్ లలో ఎస్.టి.ఆర్ రైజర్స్ విజయం సాధించింది. రన్నర్ అప్ ఏడిఆర్ వారియర్స్,మూడవ స్థానం లో ఎం ఆర్ సూపర్ కింగ్స్ విజేతలుగా నిలిచారు. విన్నర్స్ కి 30 వేల నగదు ట్రోఫీని ఆక్స్ఫర్డ్ స్కూల్ అధినేత బోగ రవి ప్రసాద్ అందజేశారు. రెండవ బహుమతి 20వేల నగదును ఇందూరి గంగాధర్ మూడో బహుమతి పదివేల నగదు రూపాయలను రాజారాణి రెస్టారెంట్ కిరణ్ రెడ్డిలు అందజేశారు.ప్రతి ఆటగాడికి నోవా హాస్పిటల్ అధినేత గట్టు నరేష్ అందించగా,టైటిల్ స్పాన్సర్షిప్ సత్య హాస్పిటల్ ఉదయ్ కుమార్‌లు అందజేశారు.బాల్స్ స్పాన్సర్ గా శ్రీ రామ సూపర్ మార్కెట్ హరీష్ అందించారు.ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఇస్తూ, సిరీస్ మొత్తానికి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ చిట్టేటి విక్రం రెడ్డి కి అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ తాజా మాజీ చైర్మన్ మోర హనుమాన్లు, క్రీడ నిర్వాహకులు మ్యాకల రమేష్,కొయ్యడి మహిపాల్,ఎద్దండి దివాకర్ రెడ్డి,మోర రామ్మూర్తి,కాటిపల్లి రాంరెడ్డి,ఎలిగేటి అనిల్, కల్లెడ ధర్మపురి,బత్తిని నాగరాజు, భూమయ్య, ప్రెస్ క్లబ్ ప్రాంచయిజర్ ఇందూరి గంగాధర్, మాజీ కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి,మహేష్ గౌడ్,మహేందర్, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది గుండు సున్న

## - మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

సూర్య, జగిత్యాల అర్బన్



కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తెచ్చింది గుండు సున్న అని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. ఆదివారం జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్, కండ్లపెల్లి, హైదరాపల్లె గ్రామాలలో గ్రామ సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అన్నారు. తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అన్నారు. తెలంగాణ నుంచి రెండు జాతీయ పార్టీలకు చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తెచ్చింది అక్షరాల గుండు సున్నా అన్నారు. రెండు జాతీయ పార్టీలు బిజెపి,కాంగ్రెస్ తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో దారుణంగా ఫెయిల్ అయ్యాయి. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని అన్నారు. బిజెపి కాంగ్రెస్ మోసపూరిత హామీలపై ప్రశ్నించే గొంతుగ ప్రజల పక్షాన పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడు ఆనందరావు, సీనియర్ నాయకులు గంగారెడ్డి, రాజన్న, అంజయ్య,కొల గంగా రావు,ప్రభాకర్ రావు, అది రెడ్డి, సత్యం రావు, రాములు,గంగారెడ్డి, మహిళలు దుబవ్వ, కవిత పద్మ, మమత, పుష్ప, యూత్ నాయకులు హరీష్, రాజేష్, సాయి, మహేందర్, అజయ్, నరేష్, రవి, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ వ్యవహారాల పై పూర్తిస్థాయి విచారణ

## - జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్

సూర్య, జగిత్యాల ప్రతినిధి



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని గంబీర్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వ్యవహారాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా సహకార అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ తెలిపారు. సంఘం అధ్యక్షుడు పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి భూమి కొనుగోలు పై సంఘ సభ్యులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఆదివారం జిల్లా సహకార అధికారి గంబీర్పూర్ సంఘాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ పరిధిలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి భూమి కొనుగోలుకు సంబంధించిన అనుమతులను వెంటనే రద్దు చేశామని తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి సంఘం అధ్యక్షునికు చెల్లించిన మొత్తాన్ని తిరిగి వసూలు చేస్తామన్నారు. సంఘం పరిధిలో ఎరువుల విక్రయాలను వెంటనే ప్రారభించాలని సంఘం కార్యదర్శిని డీసీవో ఆదేశించారు. పాలకవర్గం వ్యవహారాలపై విచారణ చేస్తామని, రైతులు ఆందోళన విరమించాలని సూచించారు. డీసీవో సూచనల మేరకు రైతులు తమ ఆందోళన విరమించారు. అంతకు ముందు ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఈ అంశంపై విచారణ జరపాలని జిల్లా సహకార అధికారికి సూచించారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ

సూర్య, పెగడపల్లి



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న లక్ష డప్పులు వేయి గొంతులు భారీ ర్యాలీకి హాజరు కావాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనాలని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా చంకన డప్పు వేసుకొని ర్యాలీ విజయవంతం చేయాలనీ, ప్రతి ఒక్కరూ పాల్గొని తమ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సభ్యులు, మోదుంపల్లి అంజయ్య, కొత్తూరి బాబు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరెల్లి లక్ష్మీరాజాం, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు బాలే అంజయ్య, ఆత్మకూరు చందు,బొమ్మేన స్వామి, శ్రీరాం అంజయ్య, దీకొండ మహేందర్, బాలే అంజయ్య, ఆటోస్వామి, సుంకే రాజయ్య, సురేష్,నాలువాల లక్ష్మణ్, వంశీ, విద్యాసాగర్, బొమ్మేన సుధాకర్, వినోద్, కుంటాల లక్ష్మీరాజాం, బాబు, లక్ష్మీకాంతం, కృష్ణ, మల్లేశం,కొల్లూరి రమేష్, కొత్తూరి అనిల్,సుంకే శంకర్,బేక్కెం అంజయ్య, నలువాలా మల్లయ్య, పెద్ద నర్సయ్య, మారంపెల్లి లక్ష్మణ్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుస్తె మట్టేలు అందజేత..

సూర్య, మెట్‌పల్లి



పట్టణంలోని ఇందిరా నగర్‌కు చెందిన రమ్య వివాహం సందర్భంగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసు కున్న పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఎంవైఏ యూత్ సహకారంతో ఆదివారం పట్టు చీర, పుస్తె మట్టెలు అందజేశారు. ఆపదలో అండగా ఉంటూ వివిధ రూపాలలో పేద ప్రజలకు సేవ చేస్తున్న ట్రస్ట్ సభ్యులను సిఐ నిరంజన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్ గౌడ్, వన్నెల రాము, చిలమంతుల మహేష్, చిలమంతుల మధు, బాజోజి చారి, కమటం రాము కుమార్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు-వెయ్యి గొంతులు గోడ పత్రిక ఆవిష్కరించిన ఎమ్మార్పిస్ నాయకులు

సూర్య, ఎండపల్లి



మండలంలోని రాజారాం పల్లి వివేకనంద చౌరస్తాలో విగ్రహం వద్ద ఎమ్మార్పిస్ జిల్లా ప్రధాన కార్యదర్శ మోకినపల్లి సతీష్ ఉమ్మడి మండల అధ్యక్షుడు చెన్న కుమారస్వామి, ఆధ్వర్యంలో లక్షల డబ్బులు వేయి గొంతులు కరపత్రాన్ని ఆవిష్కరించారు.మంధకృష్ణ మాదిగ పిలుపు మేరకు హైదరాబాద్ ఎల్ బి స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే లక్షల డప్పులు వెయ్యి గొంతులు మాదిగల మహా భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకుని హైదరాబాద్ నడి ఒడ్డున జరిగే ర్యాలీ విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం. మోకేనపల్లి, మండల కార్యదర్శి బోయిని ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు అరెల్లి అనిల్, సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్, నవీన్, రాజేందర్, శ్రీనివాస్,సాయికార్తీక్, మహేష్, బోయిని భూమయ్య, పాల్గొన్నారు.

# కారుకు నిప్పంటించిన దుండగులు

సూర్య, జగిత్యాల



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు హౌసింగ్ బోర్డ్ రామాలయం వెనుక పార్కు చేసి ఉన్న కారుపై గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు అంటించారు. వినయ్ అనే వ్యక్తి తన కారును క్యాంపు లోని రామాలయం వెనుక పార్కింగ్ చేసి వ్యక్తిగత పనిపై వెళ్లాడు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు కారుపై పెట్రోల్ పోసి నిప్పు అంటించి పరారయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే నీళ్లను పోసి మంటలను ఆర్పి వేశారు. కారుకు నిప్పు పెట్టిన విషయం తెలుసుకున్న యజమాని వినయ్ జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని చేరుకొని టౌన్ ఎస్సై మన్మధరావు దర్యాప్తు చేపట్టారు.

# పోచమ్మ తల్లికి చలి బోనాలు..

సూర్య, మెట్‌పల్లి



ప్రతి యేటా మాగమాసంలో అమవాస్య తరువాత మొదటి ఆదివారం భక్తులు పోచమ్మతల్లికి చలి బోనాలు సమర్పించటం ఆనవాయితీ. ఆదివారం తెల్లవారు జామున 5గంటల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో చలి బోనాలతో పోచమ్మ ఆలయాల వద్దకు కుటుంబ సభ్యులతో తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొని, పిల్ల పాపలను చల్లంగా చూడు తల్లి అని అమ్మవారిని వేడుకుంటారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# పెద్దపల్లి

సోమవారం 3 ఫిబ్రవరి 2025



## ఓసీపీ -2లో వెయ్యి లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయడానికి ప్రణాళిక

### - 120 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిపై దృష్టి - టెండర్లకు ప్రతిపాదనలు పంపాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ -2 విస్తరణ ప్రాజెక్టు నుండి 1000 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ (ఓబీ) తీయడానికి ప్రణాళికలు పూర్తి అయ్యాయి. ముఖ్యంగా ప్రస్తుతం క్వారీ ముందుకు సాగాలంటే అక్కెపల్లి, తుర్కపల్లి ప్రాంతంలో 88 ఎకరాల భూసేకరణ పూర్తి కావల్సింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వద్ద పబ్లిక్ డిక్లరేషన్ అవార్డు పాస్ కోసం ఫైలు ఉంది. ఈ భూ సేకరణ ఫైల్ మరో రెండు నెలల్లో క్లియరెన్స్ వచ్చే అవకాశం ఉంది. కాగా దీనికి ముందస్తుగా 88 ఎకరాల భూమి నుండి 4 సంవత్సరాలలో 1000 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ ని తొలగించి, 120 లక్షల టన్నుల బొగ్గు తీసేందుకు సీఅండ్ఎండి నునావాత్ బలరాం , డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు ఆదేశాలతో ఆర్జీ -3 జీ.ఎం నరేంద్ర సుధాకర్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్టా వెంకటరమణ ప్రతిపాదనలు తయారు చేశారు. ఏప్రిల్ మాసంలో ఈ ప్రతిపాదనలు బోర్డులో మంజూరు కొరకు పెట్టనున్నారు.

**- 1.5 కిలోమీటర్ల తాత్కాలిక దారి మళ్లింపు**

ఓసీపీ -2 విస్తరణలో భాగంగా పెద్దపల్లి - మంథని రహదారి తాత్కాలికంగా మరలింపు తప్పని సరిగా మారింది. లద్నాపూర్ గ్రామ శివారు నుంచి రామయ్య పల్లె గ్రామం వైపు 1.5 కిలోమీటర్ల దూరం వరకు రోడ్డును మార్చుతున్నామని జీఎం నరేంద్ర సుధాకర్ రావు తెలిపారు. ఈ రోడ్డు మరలింపు ప్రతిపాదనలను ఆర్ అండ్ బి అధికారులకు పంపించామని తెలిపారు. 5 నెలల లో టెండర్లు పూర్తి అయ్యి పనులు ప్రారంభమవు తాయి. లద్నాపూర్ ప్రాంతంలో 205 ఎకరాల భూసేకరణ జరుగగా, ఇందులోని గృహాలను తొలగించారు. ఈ ప్రాంతంలో గత కొన్ని రోజుల క్రితం వచ్చిన భూకంపంతో తారు రోడ్డు పగులు చూపింది. ఈ భూమిని ఓబీ డంప్ యార్డ్ కోసం ఉపయోగిస్తామన్నారు. 2026 వ సంవత్సరం వరకు రాజాపూర్ గ్రామాన్ని సగం తీసుకోవడానికి ఎఫ్.ఆర్ రిపోర్ట్ తయారు చేస్తున్నారు.

**- రాబోయే కాలంలో నేషనల్ హైవే అయితే 4 కిలోమీటర్లు రోడ్డు డైవర్షన్**




రాబోయే కాలంలో పెద్దపల్లి- మంథని రహదారిలోని లద్నాపూర్ - రాజాపూర్ గ్రామాల ప్రాంతం లో ఆర్ అండ్ బీ రోడ్డు డైవర్షన్ (మరలింపు) జరుగుతుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ ఓసీపీ -2 విస్తరణలో భాగంగా తాత్కాలికంగా 1.5 కిలోమీటర్ల రోడ్డును మరలిస్తారు. కాగా మరో నాలుగు ఏళ్ల కాలంలో పెద్దపల్లి వయా మంథని నుంచి కాటారం వరకు రోడ్డు నేషనల్ హైవే గా మారే అవకాశాలు ఉన్నాయి. దీంతో 4 కిలోమీటర్ల దూరం తో నేషనల్ హైవే రోడ్డు మరలింపు జరిగే అవకాశం ఉంది.

**- భూనిర్వాసితులు సహకరించాలి**
**ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు**

ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 విస్తరణ కొరకు నిర్వాసితులు పూర్తిస్థాయిలో సహకరించాలి. సింగరేణి బొగ్గు జాతీయ సంపద కింద వెలుగునిచ్చే పవర్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా చేస్తుంది. ఈ క్రమంలో ఈ బొగ్గును తీయడానికి భూసేకరణ చేస్తున్నాము. మీ ప్రయోజనాలను సింగరేణి యాజమాన్యం కాపాడుతుంది. నష్టపరిహారము పూర్తి స్థాయిలో చెల్లించింది.

## సేవా భారత్ ఆధ్వర్యంలో రన్ ఫర్ గర్ల్ చైల్డ్

**సూర్య, మంథని**



సేవా భారత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం ఉదయం రన్ ఫర్ గర్ల్ చైల్డ్ 5 కె,10 కె, 21 కె రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రన్ లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి మంత్రి శ్రీధర్ బాబు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం మాట్లాడుతూ, ఆడ పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యతని మంత్రి అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా సేవా భారతి వారు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ఈ రన్‌లో పెద్దఎత్తున సాఫ్ట్ వేర్ ఉద్యోగులు పాల్గొనడంపై మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు.

## కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై విమర్శలు చేయడం సరైనది కాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పై ఇతర రాజకీయ పార్టీలు విమర్శలు చేయడం సరైనది కాదని బీజేపీ మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నిన్న జరిగిన పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి ఆర్థిక శాఖ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతి ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు సామాన్యమైన కుటుంబాలకు కూడా లాభం చేకూర్చే విధంగా ఉందని, రాజకీయ పార్టీలు కేవలం వారి ఉనికి కోసమే మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ దేశ ప్రజల కోసం ఆలోచించే పార్టీ అని, ఒకవేళ రాజకీయం కోసమే అనుకుంటే పోయిన సంవత్సరం ఈ యొక్క బడ్జెట్ పెట్టి ఉంటే ఇంకొక 100 సీట్లు పెరిగేవని, ప్రపంచ దేశాల్లో ఒక అగ్రగామి దేశంగా ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు.

## ఫిబ్రవరి 5న దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయండి

**సూర్య, మంథని**



కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న దేశ వ్యాప్తంగా జరిపే నిరసనలు జయప్రదం చేయాలని స్థానిక సి.ఐ.టి.యు ఆఫీసులో జరిగిన కార్మిక,రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్ణయించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి అనేక కొత్త చట్టాలు తీసుకొస్తుందని, వీటిని వ్యతిరేకిస్తూ కిసాన్ సంయుక్త మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 5న నిరసనకు పిలుపునిచ్చాయని, ఇందులో జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, పేద ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కేంద్రం ప్రభుత్వం నిర్ణయించాలని, 2022 లో జరిగిన రైతాంగ పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని, పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5న జిల్లా, పట్టణ,మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్, వివిధ సంఘాల నాయకులు కదారి తిరుపతి, పోచం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రలో ఊషన్నపల్లి విద్యార్థులు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం విజ్ఞాన విహారయాత్ర కు వెళ్లారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయం, రామప్ప చెరువు, లక్నవరం, మేడారం ప్రాంతాలను సందర్శించారు. వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని అక్కడి సుందర దృశ్యాలను వీక్షించారు. రామప్ప చెరువులో బోటింగ్ చేశారు. రామప్ప దేవాలయంలోని రాతి శిల్పాలను, రాతితో తయారు చేసిన నంది విగ్రహాన్ని పరిశీలించారు. లక్నవరం లోని 13 ద్వీపాలను వీక్షించారు. అక్కడి ప్రకృతి రమనీయతకు మంత్ర ముగ్ధులయ్యారు. వేలాడుతున్న వంతెనపై నడుస్తూ వారు ఆనందంతో ఉప్పొంగిపోయారు. అనంతరం మేడారం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. పాఠ్యాంశాలను పాఠ్య పుస్తకాల్లో చదివిన పిల్లలు ఈ ప్రాంతాలను ప్రత్యక్షంగా చూడడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ విజ్ఞాన, విహార యాత్రలు పిల్లల మానసిక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. దీనివల్ల పిల్లలకు ప్రత్యక్ష అనుభవం కలిగి, వారు నేర్చుకున్న విషయాలు దీర్ఘకాలంగా ఉండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, బండారి స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**- గంగారంలో ప్రత్యేక హెూమాలు**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో శనివారం భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గంగారం గ్రామంలో భీమని రవీందర్ ఆధ్వర్యంలో భక్త మార్కండేయని ప్రత్యేక పూజలు, హెూమాలు ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.భక్త మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు మాట్లాడుతూ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని పద్మశాలి కుల బాంధవులు జయంతి సందర్భంగా భక్త మార్కండేయ స్వామి రథోత్సవాన్ని కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. గత కొద్ది ఏండ్లుగా పద్మశాలి కుల బాంధవులు కలిసికట్టుగా కన్నుల పండుగ కుల దైవం, ఆరాధ్య దైవం మార్కండేయుని రథోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. కుల ఆరాధ్య దైవమైన భక్త మార్కండేయ మహర్షి చిన్న వయసులోనే శివ భక్తి అలవర్చుకొని మూడులోకాలకు ఆరాధ్య దైవంగా పూజలందుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కూడా ఇలాగే మార్కండేయ జయంతి మరియు రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి కుల బాంధవులైనటువంటి మార్కండేయ స్వామిని కొలుచుకుంటూ అంగరంగ వైభవంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సహకరించిన హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు గోలి సుధాకర్, మండల అధ్యక్షులు సబ్బని రాజమల్లు, సంఘం నాయకులు ఆడెపు రాజు, ఆడెపు శ్రీనివాస్, వొడ్నాల రాజయ్య,వొడ్నాల శ్రీనివాస్, వొడ్నాల రమేష్, చేరాల శంకర్, కుమ్మరికుంట కుమార్, పాసికంటి రవీందర్, గోలి శ్రీకాంత్,గోలి శ్రీనివాస్, గోలి నరేష్, గుట్ట శ్రీహరి, కాసర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బొడ్రాయి వద్ద తాజా మాజీ సర్పంచ్ పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి విగ్రహం వద్ద తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆదివారం పూజలు



నిర్వహించారు. బొడ్రాయి, మహాలక్ష్మి, భూలక్ష్మీ విగ్రహాలకు చీరలు కట్టించారు. పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పుల అనిత-రవీందర్ రావు, పల్లె మంజుల-తిరుమల్ రావు, పల్లె అమర పాల్గొన్నారు.

సూర్య



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు అవకాశం ఇస్తే ఏం ఉద్ధరించారు

**- గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్యలను గెలిపించండి**

**- ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోగడ గెలిచిన కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడారా? టీచర్స్ సమస్యల కోసం పోరాడారా? గెలుపు కోసమే ఆ రెండు పార్టీలు ఎప్పుడు ఆరాటపడ్డాయే తప్ప, ఏనాడూ సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది, మాట్లాడింది ఏమీ లేదని, ఆ రెండు పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బిజెపి అభ్యర్థులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్లోని విద్యానగర్ రోడ్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల కార్యాలయాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు మాట్లాడుతూ గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్, నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పెద్ద తేడా ఏమీ లేదని, ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల, టీచర్ల సమస్యలపై పట్టింపు లేదని, వాళ్లను గోస పెట్టిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే నేడు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని, పట్టభద్రులు, టీచర్లు జరగబోయే ఎన్నికల్లో ఈ రెండు



పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలో లేకపోయినా పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం, జీవో 317పై కొట్లాడింది బిజెపి యే నని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రులకు, టీచర్లకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని, శాసనమండలిలో ప్రభుత్వం మీద పోరాటం చేయాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్యలు మాట్లాడుతూ సమస్యలపై అవగాహన ఉందని, పరిష్కారం కోసం కొట్లాడే ధైర్యం ఉందని, జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా తమకు అవకాశం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికలపై బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు, ప్రముఖులు, అభ్యర్థులు హాజరై శ్రేణులకు తగిన దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జ్, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, మీడియా కన్వీనర్ కట్టకం లోకేష్, మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, లతోపాటు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, మండలాధ్యక్షులు, వివిధ మోర్చా బాధ్యులు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగులు సత్తా ఉన్న వ్యక్తులు అని నిరుపించుకోవాల్సిన సమయం వచ్చింది

**- మీ ఓటు మీ భవిష్యత్తుకు పునాది కావాలి - ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మనం వికలాంగులం కాదు.... వికలాంగులు అంటే ఏ మాత్రం చేతకాని వ్యక్తులం కాదు అని... సత్తా ఉన్న వ్యక్తులం అని నిరుపించుకోవాల్సిన సమయం వచ్చిందని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెషర్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఆధివారం కరీంనగర్ కళాభారతిలో తెలంగాణ ఆదర్శ దివ్యాంగుల సంఘ ఆధ్వర్యంలో దివ్యాంగ పట్టభద్రుల ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన



మాట్లాడుతూ దివ్యాంగులు అనే పదానికి ముందు వికలాంగులు అనే పదాన్ని ఎక్కువ మొత్తంగా వాడే వారు దీన్ని తీవ్రంగా



వ్యతిరేకించిన వారిలో ఎక్కువగా పోరాటం చేసిన వారిలో నేను ఒక్కడినన్నారు. నేటి అవినీతి రాజకీయాలను మార్పు చేయడంలో దివ్యాంగ పట్టభద్రుల ఓటు కీలకం కావాలన్నారు. దివ్యాంగులు వారి భవిష్యత్తుకు పునాధి వేసుకునే అవకాశం వచ్చిందని దాన్ని వృధాచేసుకోవద్దాని తమ సత్తా చాటాలన్నారు. ప్రస్తుత రాజకీయ క్రీనీడలో దివ్యాంగులు నిర్లక్ష్యానికి గురుఅవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల ఓట్ల కోసమే నాయకులు వారి గురించి మాట్లాడుతూ అందలం ఎక్కుతు తరువాత వారిని విస్మరిస్తున్నరన్నారు. దివ్యాంగులు ఏకతాటిపైకి వచ్చి తమ భాధలను పట్టించుకునే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో దివ్యాంగులకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, రిజర్వేషన్లు అమలులో పారదర్శకత పాటించడం లేదన్నారు. మార్పు కోసం ప్రతి ఒక్క దివ్యాంగ పట్టభద్రుడు పిడికిలి భిగించే సమయం ఇదేన్నారు. దివ్యాంగ పట్టభద్రుల కోసం, యువత భవిష్యత్తు కోసం తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకుని మీ ముందుకు వచ్చిన తనను ఆధరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదర్శ దివ్యాంగులసంఘ ప్రతినిధులతో పాటు వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, పట్టభద్రులు, దివ్యాంగ పట్టభద్రులు పాల్గోని ప్రసన్న హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు పాల్గోన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ వివాహ వేడుకల్లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ



వొడితల ప్రణవ్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, సతీష్ గౌడ్, సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి, దాసరపు లక్ష్మణ్, సతీష్ యాదవ్, జగన్ రెడ్డి, కర్ర రాంగోపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య మల్యాల**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ అమలుకై చలో హైదరాబాద్



లో ఈనెల 7న నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్‌ను శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నలవాల సంజీవ్, మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, మునుగూరు లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, తడగొండ శ్రీనివాస్, విజేందర్, నివాస్ గంగారం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రోత్సాహమే కలలకు జీవం

**సూర్య, హుజురాబాద్**



ప్రజల ప్రోత్సహం, ప్రభుత్వ సహకారం ఉంటే కలలకు జీవం అని, కళాకారులు తమ ప్రతిభను మరింత ప్రదర్శిస్తారని తెలంగాణ రాష్ట్ర వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కృపాదానం అన్నారు. ఆదివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో పెన్షన్ భవన్లో ఇటీవల గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన కళాకారులను కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రిపబ్లిక్ పరేడ్ లో పాల్గొన్న మెట్టపల్లి కళాకారులు భవాని బృందం ప్రపంచ గిన్నిస్ బుక్ లో నమోదు కావడం, భోపాల్‌లో లోక్ కళారంగ్ కార్యక్రమంలో ఎలబోతారం గ్రామ డప్పు కళాబృందం అందసి నారాయణ బృందం తమ ప్రదర్శనలు ఇచ్చిన సందర్భంగా వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృపాదానం మాట్లాడుతూ కళాకారులకు సరైన గుర్తింపు సమాజం ఇచ్చినప్పుడు కలలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. కళాకారులు సైతం తమ కలలను ముందుకు తీసుకెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు దాసు గోపాల్ రావు, కార్యదర్శి కన్నన్ దొరై రాజు, రమేష్ పంజాల రామనారాయణ గౌడ్, బండ కిషన్, దాసరపు కుమార్ ఇంద్రకరణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకారుల డప్పుల ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డికి టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ సంబురాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డికి టికెట్ కేటాయించినందుకు గానూ



కరీంనగర్‌లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వీట్లను పంచుకున్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. రానున్న ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని.. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. లక్షల మంది జీవితాల్లో వెలుగునింపిన వ్యక్తి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకువచ్చారని చెప్పారు. విద్యారంగంలో తనదైన శైలితో సేవలందించారని గుర్తుచేశారు. గెలుపు నిర్ణయం ఖచ్చితమైపోయిందన్నారు. గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులకు అండగా, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- చొప్పదండి ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు.



ఆదివారం చొప్పదండి మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి ఏఐసీసీ పెద్దలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని ముందుకు వెళ్తానని అన్నారు. తను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రతి పట్టభద్రునికి చేదో డు వాదోడుగా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను నాలుగు జిల్లాల పరిధిలో పర్యటించానని ప్రతి ఒక్కరూ తనకు అండగా ఉంటారని నరేందర్ రెడ్డి జీవిత ప్రయాణంలో ఓటమి లేదని కచ్చితంగా రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి తీరుతానని బీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసాన్నారెడ్డి, మాజీ ఎంపీపీలు గుర్రం భూమిరెడ్డి, చిలుక రవీందర్ పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లకు అడ్డేది....

## - సర్కారు ఆదాయానికి గండి.. - మోసపోతున్న అమాయకులు..

**01) సూర్య మెట్‌పల్లి:-**

అటు సర్కారు ఆదాయానికి గండి కొడుతూ.. ఇటు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తూ కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నారు. వీరికి కొందరు ప్రజాప్రతినిధుల అండదండలు ఉండటంతో అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం వెనుకాడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. మెట్‌పల్లి తో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ అనుమతులు లేకున్నా వెంచర్లు వేస్తున్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే భూముల్లో హద్దురాళ్లు పాతుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాట్లుగా వేసి అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. మరికొన్ని చోట్ల మున్సిపాలిటీకి 10 శాతం భూమి కేటాయించకుండా... రహదారులు, మురుగుకాలువ, విద్యుత్తు తదితర సదుపాయాలు కల్పించకుండానే యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు.

### కూల్చివేస్తున్నా... నాటిస్తున్నారు

ప్లాట్ల హద్దురాళ్లను అధికారులు తొలగించడం.. మళ్లీ అక్రమార్కులు నాటించడం రివాజుగా మారింది. ఇలా సంవత్సరంలో మూడు పర్యాయాలు జరిగింది. ఇటివల పట్టణంలోని సాయి బాబా దేవాలయం ముందు, పెద్దమ్మ దేవాలయం వద్ద, చిలుకల చిన్నమ్మ దేవాలయం వద్ద అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తే "సూర్య దినపత్రికలో" అను 'మతి'లేని వెంచర్లు అనే కథనం ప్రచురితం కావడంతో మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో హద్దురాళ్లను తొలగిం చారు. తర్వాత పక్షం రోజులకే అక్రమార్కులు పాతించడం గమనార్హం. ఈ క్రమంలో కొనుగోలుదారులు ఆయోమయంలో పడిపోత ున్నారు. కఠినంగా వ్యవహరించే అధికారులకు ప్రజాప్రతినిధులు అడ్డుపడుతు న్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఆటంకం కలిగిం చొద్దని వారు హుకుం జారీ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ప్లాట్లకు అధికారులు సైతం సహకరిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు పట్టణంలోని ఆరపేట, వెంకట్రావుపేట్ లో హైవే ను ఆనుకొని అక్రమ వెంచర్లు ఏర్పాటు చేశారు. హైవే ను ఆనుకొని




అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

### కఠినచర్యలు తీసుకుంటాం

**- కమిషనర్ మోహన్..**



ఇప్పటికే వెంచర్లలో పాతిన హద్దురాళ్లు తొలగించాం. వెంచర్ నిర్వాహకులకు నోటీసులు సైతం ఇచ్చాం. త్వరలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. ఉన్నతాధికారులకు నివేదించి చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటాం.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

**- చదువుతోనే జీవితానికి సార్థకత**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య గంగాధర/ రామడుగు**



కష్టపడి చదివి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండలం దేశరాజుపల్లి వద్ద గల వసుధ కన్వెన్షన్ లో కోట ఇన్స్టిట్యూట్ ఆఫ్ జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు చదువుతోనే సార్థకత ఏర్పడుతుందన్నారు., కడు పేదరికంలో ఉన్న వ్యక్తులను కూడా సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే శక్తి ఒక్క చదువుకే ఉందని . ఎక్కడో చిన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏపీజే అబ్దుల్ కలాం కష్టపడి చదువుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా, దేశ రాష్ట్రపతిగా ఎదిగారన్నారు. ఇంటర్ విద్య అనేది రంగుల ప్రపంచం, విద్యార్థులు రంగుల ప్రపంచానికి ఆకర్షితులు కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలన్నారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదిగి, కన్నవారికి, ఉన్న ఊరికి, చదువుకున్న కళాశాలకు పేరు తీసుకురావాలన్నారు ఎలాంటి లాభాపేక్ష లేకుండా, విద్యార్థులకు తనవంతుగా ఉత్తమ విద్యను అంద జేయాలన్న సంకల్పంతో కరీంనగర్ పట్టణంలో కళాశాలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్న కళాశాల చైర్మన్ అంజిరెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో కళాశాల మరింత అభివృద్ధి పథంలో నిలిచి మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అంజిరెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని జయించే దివ్య శక్తి దివ్యాంగులకే ఉంటుంది

**- వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది**

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, దివ్యాంగులకు దైవం తరఫున దివ్య శక్తి ఉంటుందని, వైకల్యాన్ని జయించి రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యమని సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కళాభారతిలో ఆదివారం జరిగిన దివ్యాంగుల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పరిస్థితుల్లో అంగవైకల్యం కలిగినప్పటికీ దానిని భర్తీ చేసేందుకు ఆత్మవిశ్వాసం తో పాటు ఏదో ఒక రంగంలో ప్రతిభను భగవంతుడు ప్రసాదిస్తాడన్నారు. పాటలైనా ఆటలైన ఎలాంటి నైపుణ్యాలను ప్రదర్శించిన ప్రకృతి ప్రసాదించిన వరం లాగా సకలాంగులను మైమరిపించే విధంగా అబ్బురపరిచే ప్రతిభ ఉంటుందన్నారు. అన్ని ఉండి కూడా ఆత్మవిశ్వాసం లేకుంటే శూన్యమన్నారు. ఆత్మవిశ్వాసంతో బ్రతికే వారిలో దివ్యాంగులు ముందంజలో ఉంటారని వైకల్యాన్ని జయించి సమాజంలో దివ్యాంగుల పాత్ర గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఇందులో దివ్యాంగులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడం ప్రభుత్వ పారదర్శకతకు సంకేతమన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ఆదుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనిస్తూ, సమాన హక్కులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని తల్లి వలె చూసుకుంటుందన్నారు. వికలాంగులకు రూ.4000పెన్షన్ సౌకర్యంతో పాటు ఉచిత ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మాదిరిగా త్వరలో అమలు చేయబోతుందన్నారు. మీకు ఏఇబ్బంది వచ్చినా..ఎలాంటి సమస్యలు ఉన్నా నేనున్నానంటూభరోసా కల్పించి, సుడా కార్యాలయానికి వచ్చి తన సేవలను వినియోగించుకోవాలని, చైర్మన్ నరేందర్ రెడ్డి చెప్పగానే దివ్యాంగులు కరతాల ధ్వనులతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.



## దాత 'రేండ్ల' తో స్మశాన వాటిక అభివృద్ధి...

# విద్యుత్ కనెక్షన్ ఇవ్వని అధికారులు

**- స్వతగా రూ.12 లక్షలు వెచ్చించిన ఫలితం శూన్యం -సంవత్సరంగా వృథాగా ఉన్న బోరు**

**- మరింత అభివృద్ధి చేస్తానన్న...కరుణించని అధికారులు -ట్యాంక్, షవర్లు, వాటర్ ప్లాంట్ పెట్టిస్తా : రేండ్ల కుమారస్వామి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రేండ్ల కుమారస్వామి - శారదా దంపతులు ముందుకు వచ్చి గ్రామంలోని స్మశాన వాటిక ( వైకుంఠధామం) కు రూ. 12 లక్షల సొంత ఖర్చుతో అభివృద్ధి చేశారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ వద్ద నుండి రాళ్ల ఘాటుకు వెళ్లేదారిలో రాళ్ళ ఘాట్ వద్ద స్మశాన వాటిక ఉంది. ఇది అభివృద్ధికి నోచుకోవడం లేదని స్థానిక నివాసి ఓసీపీ-1 ఉద్యోగి రేండ్ల కుమారస్వామి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన తండ్రి రేండ్ల వెంకటయ్య స్మారకార్థం గత మూడు సంవత్సరాల క్రితం స్మశానవాటికలో రూ.10 లక్షలు వెచ్చించి రెండు బర్నింగ్ పాయింట్ల ను నిర్మించారు. మరో రెండు లక్షలు మట్టి పోయించి చదును చేయించారు. స్మశాన వాటికకు వచ్చే వారి కోసం ఈ ప్రాంతంలో 10 బెంచీలు వేయించారు.




**దాత బోరు వేయించిన... విద్యుత్ లేదు...:-**

స్మశానవాటికలో రేండ్ల కుమారస్వామి తన సొంత ఖర్చులతో గత సంవత్సరం బోర్ వేయించాడు. దీనికి దాదాపు రూ.75 వేలు ఖర్చు పెట్టారు. సంవత్సర కాలంగా బోరు వృధాగా ఉంది. దీనికి రూ.50 వేల విలువ చేసే బోర్ మీటర్ ఇవ్వడానికి దాత కుమారస్వామి సిద్ధంగా ఉన్నాడు. ఇక ఇక్కడ అసలు కథ ప్రారంభమైంది. ఈ స్మశాన వాటికకు విద్యుత్ సౌకర్యం లేదు. తేదీ:- 3/4/2024 న యాదగిరి ఓదెలు ఇంటి నుండి స్మశాన వాటిక వరకు 8 విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అప్పటి గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ సెక్రెటరీలు రామగిరి విద్యుత్ ఏఈ కి లేఖ రాశారు. అది కాస్త బుట్ట దాఖలు అయింది. విద్యుత్ సౌకర్యం లేక ఈ పరిస్థితి దాపురించింది.



**రోడ్డు సౌకర్యం నామ మాత్రమే...**

కలవచర్ల ప్రభుత్వ పాఠశాల పక్కనుండి రాళ్లమాటు ప్రాంతంలో ఉన్న స్మశాన వాటికకు రహదారి లేదు . కొద్ది దూరం సిమెంట్ రోడ్డు ఉన్న, అత్యధిక దూరం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం లేక, ఇక్కడికి వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనిపై ఎవరికి పట్టింపు లేదని ఆరోపణలు వెలువడుతున్నాయి. దీనికి తోడు లైటింగ్ లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

**విద్యుత్ కనెక్షన్ ఇస్తే... ట్యాంక్, షవర్లు, వాటర్ ప్లాంట్ పెట్టిస్తా**

**-దాత రేండ్ల కుమారస్వామి పటేల్**



కలవచర్ల స్మశాన వాటికను రూ.12 లక్షలతో అభివృద్ధి చేసా, బోర్ వేయించా, మోటారు కొనుగోలు చేసా. విద్యుత్ కనెక్షన్ ఇస్తే ట్యాంక్ నిర్మించి, షవర్లు నిర్మిస్తా, ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ పెట్టిస్తా. స్మశాన వాటిక చుట్టూ పండ్ల జాతి, ఇతర జాతి మొక్కలు పెట్టిస్తా. తక్షణమే అధికారులు స్పందించి విద్యుత్ కనెక్షన్ ఇప్పించండి.

**కలెక్టర్ గారు...విద్యుత్ కనెక్షన్ ఇప్పించండి :-**

**- గంగుల శంకరమ్మ, గ్రామస్తురాలు**



జిల్లా కలెక్టర్ గారు జర స్పందించండి. ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ కనెక్షన్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామానికి చెందిన దాత రేండ్ల కుమారస్వామి - శారద దంపతులు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారు. విద్యుత్ సౌకర్యం కల్పిస్తే ఇబ్బందులు తీరుతాయి.

**మంత్రిగారు.... జర దృష్టి సారించండి:-**

**-యాదగిరి లలిత, గ్రామస్తురాలు**



మంథని నియోజకవర్గ మంత్రి శ్రీధర్ బాబు ఈ సమస్యలపై దృష్టి సారించండి. స్మశాన వాటికలో విద్యుత్ సౌకర్యం కల్పించండి. సిమెంట్ రోడ్డు కి నిధులు మంజూరు చేయించండి. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తీరుతాయి.

# కేంద్రం బడ్జెట్లో గిరిజనులకు తీవ్రఅన్యాయం

**- లైవ్ నరేష్ నాయక్**

**సూర్య కోనరావుపేట**



పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంఛార్జి బానోత్ నరేష్ నాయక్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి, గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు,బడా కాంట్రాక్టర్ల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా. ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440 కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబా జన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు.రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్లో ఆంధ్ర తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. గిరిజనుల్లో పేదరికం,అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ నాయక్, మండల నాయకులు ప్రకాష్, తిరుపతి, సాగర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికుడు ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటి,స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రేనే హాస్పిటల్ కరీంనగర్ సౌజన్యంతో పవర్ లూమ్ కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని సిరిసిల్ల పట్టణంలోని జయప్రకాష్ నగర్ లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు రాపెల్లి లక్ష్మీనారాయణ,సైకాలజిస్ట్ కె.పున్నం చందర్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్ లు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని,ఈ రోజుల్లో బీపీ,షుగర్ వ్యాధులు అందరికి వస్తున్నాయని, ప్రతి 3నెలలకు ఒక సారి ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని కార్మికులకు సూచించారు.కార్మికుల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడం,పౌష్టికాహారం ఆవశ్యకతను కార్మికులకు తెలియజేయడం కోసం ప్రతి వీధిలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్య శిబిరంలో రైనే హాస్పిటల్ డాక్టర్ ఆలయ 150 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ దాసరి తిరుమల,మాజీ ఎంపీటీసీ బుర్ర మల్లిఖార్జున్,ఆడేపు చంద్రకళ,వంతడ్పుల రాము, వేముల దామోదర్,గుర్రం శంకర్,అవధూత శ్రీహరి, చిందం సాయికుమార్, అభి, మాదాసు గంగారం హాస్పిటల్ స్టాఫ్, కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లసాన్ని కలిగిస్తాయి

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున చందుర్తి క్రీడాకారుల ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలు జరిగాయి. ఈ క్రీడల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అలాగే శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకులు ఫోన్ చెట్టి రాకేష్, మేడిశెట్టి శ్రీహరి, వెంగళ వెంకటేష్ లు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర జై భారత్ ఆధ్వర్యంలో ఈ క్రీడలను నిర్వహిస్తున్నామని యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు, నాయకులు, మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- నర్మాలలో పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు**

**సూర్య గంభీరావుపేట**

వారంతా చిన్ననాటి స్నేహితులు ఒకే చోట చదువుకున్నారు కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడ్డాక మరికొంతమంది వ్యాపారం ఇతర రంగాల్లో కొనసాగు తున్నారు. గంభీరావుపేట మండలం నర్మాల ప్రాథమిక పాఠశాలలో 2002-03 ఏడవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆదివా రం నర్మాల పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు అలింగణాల నడుమ నాటి మధురమృతులను నెమరు వేసుకున్నారు. దాదాపు 22 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు 2000 సంవత్సరంలో డీఎస్సీ పొందిన పైడి రాజు రామచంద్రం దేవరాజు హజ్ నాయక్ శంకర్లు మొదటి పోస్టింగు నర్మాల గ్రామాన్ని ఎంచుకొని మండలంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయంగా ఘనంగా శాలువాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యా ర్థులు ఒకే చోట చేరడంతో సందడి వాతావరణం నెలకొంది. ఇకనుంచి టచ్ లో ఉండాలంటూ ఫోన్ నెంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ చరవాణీలలో బంధించుకున్నారు.

## కీ. శే. సిద్ధాంతి శంకరయ్య జ్ఞాపకార్థం డప్పుల పంపిణి

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కీ.శే.సిద్ధాంతి శంకరయ్య 4వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు సిద్ధాంతి కళాధర్, సిద్ధాంతి దీక్షిత్, కోదురు పాక గ్రామ డప్పు కళాకారులకు ఈ రోజు డప్పులను పంపిణీ చేయడం జరిగింది.

## ఒకే కాన్పులో ఐదు మేక పిల్లలు జననం

**సూర్య గంభీరావుపేట**



ఒకే కాన్పులో ఐదు మేక పిల్లలు జన్మించిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లిలో గురువారం చోటుచేసుకుంది. సాధారణంగా మేక ఒకటి లేదా రెండు పిల్లలకు జన్మనిస్తుంది. గ్రామానికి పొన్నమేని రవీందర్ కు చెందిన మేకకు ఒకే కాన్పులో ఐదు పిల్లలకు జన్మనిచ్చింది. ఇందులో నాలుగు మగవి కాగా, ఒకటి అడా పిల్ల ఉంది. పిల్లలన్నీ ఆరోగ్యం ఉండి చెంగుచెంగునా దుంకుతుంటే చూడ ముచ్చటగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు.

## టీయుడబ్ల్యూజేహెచ్-143

**- మహాసభలను విజయవంతం చేయాలి**

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్య వేములవాడ**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యు జే హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, జిల్లా రమేష్, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, బుర్ల సందీప్, ప్రదీప్, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, శ్రీకాంత్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్, నాగరాజు, గంగాధర్, హరీష్,షోయబ్, శ్యామ్ లతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నీలకంఠంకు నంది పురస్కారం

**- పురస్కారం అందుకుంటున్న నీలకంఠం**

**- తెలుగు సాహిత్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా నంది పురస్కారం**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన గుండెల్లి నీలకంఠం తెలుగు సాహిత్యంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు సాహితి కళావేదిక జాతీయ నంది పురస్కారానికి ఎంపిక చేసింది. ఆదివారం వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు పురస్కారాన్ని అందజేశారు.ఎవుసం యాసంగి నవలలు మా ఊరు మానేరు కవిత సంపూటాలు రచించారు. తెలుగు మహాసభలో కీలక ఉపన్యాసం తెలంగాణ సారస్వత పరిషత్ లో పాల్గొన్నారు. నీలకంఠం తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలకు గుర్తింపుగా పురస్కారం అందచేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పురస్కారం పొందడం ఆనందంగా ఉందని నీలకంఠం అన్నారు.

## విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు 'మా 'వృద్ధులతో..

**సూర్య గంభీరావుపేట**



ఎల్లారెడ్డిపేట మండలం విజ్ఞాన్ ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆదివారం అధ్యాపక బృందంతో సహా మానవీయ విలువల విజ్ఞాన యాత్రకై గంభీరావుపేటలోని మా అభాగ్యుల అనాధ వృద్ధాశ్రమమునకు వచ్చి వయోవృద్ధులతో విద్యార్థిని విద్యార్థులు మాట ముచ్చట్లతో పరస్పర అనుభూతులు పంచుకుని జీవితంలో పెద్దల పట్ల ఎలా మెదలు కోవాలో తెలుసుకున్నారు. వృద్ధులకు పాఠశాల వ్యవస్థాపకులు లతిఫ్ ప్రిన్సిపాల్ శరత్ కుమార్ విద్యార్థులు స్వయంగా అన్నం కూరలు వడ్డించి కడుపు నిండా దగ్గరుండి భోజనం అందించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఊరు కోసం ఉద్యోగం వదిలి తన పరిధిలో 19 సంవత్సరాల నుండి ఏమి ఆశించకుండా స్వయం గా వృద్ధులకు సేవలు అందిస్తున్న మల్లుగారి నర్సయ్య గౌడ్ ను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు కుటుంబ విలువలు మానవతా విలువల వంటి నైతికతను నేర్పే విధంగా వృద్ధాశ్రమమును సందర్శింపజేసిన లతీఫ్ కు ప్రిన్సిపాల్ శరత్ కుమార్ కు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆశ్రమంలోని



వృద్ధులకు అన్నదానంతో పాటు క్వింటాల్ బియ్యం, విజ్ఞాన పాఠశాల బృందం అందజేశారు.

# బిజెపి ఎంపీలు రాజీనామా చేయండి

## -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్

**సూర్య-గోదావరిఖని:** కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల చూపిన వివక్షను నిరసిస్తూ బిజెపి ఎంపీలు రాజీనామా చేయాలని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలతో కలిసి నల్ల బ్యాడ్జీలతో ధర్నా, నిరసన కార్యక్రవాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ



అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల వివక్షత చూపుతూ బడ్జెట్ కేటాయించకపోవడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ నిరంకుశంగా, ప్రజాస్వామ్య విరుద్ధం గా పాలడ సాగిస్తుందని, బిజెపి పాలిత రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. కేంద్రంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో చేసుకున్న విభజన చట్టంలోని హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ విషయంలో జరిగిన అన్యాయంపై బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని, అవసరమైతే ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలని రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో తాజా మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల కు చెందిన వివిధ విభాగాల ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంది అవార్డు రావడం మండలానికే గర్వకారణం

## - నర్సయ్య గౌడ్ కు ఆత్మీయ సన్మానం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లుగారి నర్సయ్య గౌడ్ కు ఆదివారం మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమంలో గంభీరావుపేట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సయ్య గౌడ్ కు నంది అవార్డు రావడం గంభీరావుపేట మండలానికి గర్వకారణమని అన్నారు.గతంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి గోల్డ్ మెడల్ సాధించిన మొట్టమొదటి వ్యక్తి. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, మా అనాధ వృద్ధాశ్రమం స్థాపించి ఎంతో మందికి ఆశ్రయం కల్పించిన వ్యక్తికి నంది అవార్డు రావడం ఎంతో సంతోషకరమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు సిరిపురం రవి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెరుకూరి ప్రభాకర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటలింగం యాదవ్ బాలయ్య ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# విశ్వబ్రాహ్మణ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తా

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్

**సూర్య వేములవాడ**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ని వారి స్వగృహంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల సమైఖ్య నేతలు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల సమైఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తొగిటీ సధానందాచారి, రాష్ట్ర నేతలు తాడురి గంగయ్య, పొలాస శేఖర్, శ్రీపాద లింబాద్రి, దూరిషెట్టి నాగరాజులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారి కార్యవర్గం విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలను పొలాస నరేందర్ వివరించారు.. విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా నిధులు మంజూరు చేయడం లేదని, గత కొన్ని సంవత్సరాల నుండి రుణాల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారికి, బడ్జెట్ కేటాయింపులు జరుగక రుణాలు మంజూరు కావడం లేదని సహకార సంఘాల సమాఖ్య నేతలు వాపోయారు. విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలని, అందుకు బీసీ సాధికారిత సంఘం కృషి చేయాలన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయుటకు బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల కొరకు ఏర్పాటు చేసిన ఫెడరేషన్ కు తగినన్ని నిధులు మంజూరు చేయుటకు రాష్ట్ర స్థాయిలో బీసీ సాధికారిత సంఘం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.



# అ"పూర్వ" సమ్మేళనం...!

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని మూర్తి విద్యాలయం పాఠశాలకు చెందిన 1998 - 99 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు 26 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకుని అలనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు పంచుకున్నారు. ఈ కార్యక్రమం అదే జూలపల్లి గ్రామంలోని పాఠశాల ప్రదేశంలో గల పద్మశాలి కళ్యాణ మండపం లో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమంలో ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి విద్యార్థులు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ ఇక పై ప్రతి సంవత్సరం అందరూ కలుసుకుంటూ.. పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అలనాటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు, వేల గొంతుల కార్యక్రమం పోస్టర్ ను ఆదివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్డేపల్లి సరేందర్ ఆధ్వర్యంలో బసంతనగర్ కమాన్ వద్ద స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ పల్లె బాపు మాదిగ, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మూల్కాల కొమరయ్య లు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామం నుండి డప్పులతో మాదిగలు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మహిళలు, ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పాలకుర్తి ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి సలిగంటి శ్యామ్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు బూడిద అనిల్ కుమార్ మాదిగ, చిలుముల ప్రశాంత్ మాదిగ, గ్రామా కమిటీల నాయకులు చిలుముల రాజయ్య మాదిగ, అల్లి శ్రీధర్ మాదిగ, ముల్కాల శ్రీధర్ మాదిగ, మంతెన రవితేజ మాదిగ, నలిగంటి రాజేందర్ మాదిగ, నేరువట్ల కుమారస్వామి, నేరువట్ల నర్సయ్య మాదిగ, నేరువట్ల మురళి మాదిగ, నేరువట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా శ్రీనివాస్....

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని పెద్దబొంకూర్ గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా మూడవ సారి కూడ మిట్టపల్లి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. 3సంవత్సరాలు కలిగిన పదవి కాలంలో గౌరవ అధ్యక్షులు మిట్టపల్లి కనుకయ్య , ఉపాధ్యక్షులు వేముల రాంచంద్రం , మిట్టపల్లి వెంకటేశం , ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేశం , సంయుక్త కార్యదర్శి పెండం బిక్షపతి , కోశాధికారి వేముల రమేష్ లీగల్ అడ్వైసర్ కొండబత్తుల ఆంజనేయులు ,నియామకం అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తన మీద నమ్మకం తో బాధ్యతలు అందించిన కుల సంఘ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతాభి వందనాలు తెలియజేసారు..

# జనాభా ప్రాతిపదికన ఎంపిటిసి స్థానాల ఎంపిక

## - రామగిరి మండలం లో 13 ఎంపిటిసి స్థానాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2011 పాపులేషన్ ప్రకారం 45,768 మంది జనాభా ఉంది. ఈ లెక్క ప్రకారం ప్రతి 3వేల జనాభా కు ఎంపిటిసి స్థానాన్ని ఎంపిక చేశారు. 45,768 జనాభా లెక్క ప్రకారం రామగిరి మండలానికి 13 ఎంపిటిసి స్థానాలు వస్తున్నాయి. రత్నాపూర్ ఎంపిటిసి స్థానంలో 3154, పన్నూర్-1 లో 3275, పన్నూర్-2 లో 3054, పన్నూర్-3 లో 3000, సుందిళ్ల ఎంపిటిసి స్థానంలో(సుందిళ్ల లో 3516, ముస్త్యాల 1309 మొత్తం కలుపుకొని 4825), జల్లారం ఎంపిటిసి స్థానంలో(జల్లారం 1683, చందనాపూర్ 938 కలుపుకుని మొత్తం 2621), పెద్దంపేట ఎంపిటిసి స్థానంలో 2735 జనాభా, కలవచర్ల ఎంపిటిసి స్థానంలో( కలవచర్ల 4653, లొంకకేసారం 1030 మొత్తం కలుపుకొని 5683 జనాభా), బేగంపేట ఎంపిటిసి స్థానంలో 3810 జనాభా, నాగేపల్లి లో (నవాబ్ పేట 941, నాగేపల్లి 2399 కలుపుకుని మొత్తం 3340 జనాభా), లద్నాపూర్ ఎంపిటిసి స్థానంలో( ఆదివారం పేట 1477, లద్నాపూర్ 2078 మొత్తం కలుపుకొని 3555 జనాభా), బుధవారం పేట ఎంపిటిసి స్థానంలో( బుధవారం పేట 1288, రాజాపూర్ 1171 కలుపుకొని 2459 జనాభా), వెంకట్రావుపల్లి ఎంపిటిసి స్థానంలో 4527 జనాభా తో ఎంపిటిసి స్థానాల ఎంపిక జరిగింది. ఈ విషయంపై ఎంపిడివో బద్రి శైలజ రాణి వివరణ కోరగా సెక్షన్ ఆఫ్ 144 అఫ్ పిఆర్ యాక్ట్-2018 ప్రకారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేశామని ఆమె తెలిపారు.

# విజ్ఞాన యాత్రలో ఊషన్నపల్లి విద్యార్థులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రామప్ప దేవాలయం, రామప్ప చెరువు, లక్నవరం, మేడారం ప్రాంతాలను సందర్శించారు. వాటి ప్రాముఖ్యతను తెలుసుకొని అక్కడి సుందర దృశ్యాలను వీక్షించారు. రామప్ప చెరువులో బోటింగ్ చేశారు. రామప్ప దేవాలయంలోని రాతి శిల్పాలను, రాతితో తయారు చేసిన నంది విగ్రహాన్ని పరిశీలించారు. లక్నవరం లోని 13 ద్వీపాలను వీక్షించారు. అక్కడి ప్రకృతి రమనీయతకు మంత్ర ముగ్ధులయ్యారు. వేలాడుతున్న వంతెనపై నడుస్తూ వారు ఆనందంతో ఉప్పొంగిపోయారు. అనంతరం మేడారం ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. పాఠ్యాంశాలను పాఠ్య పుస్తకాల్లో చదివిన పిల్లలు ఈ ప్రాంతాలను ప్రత్యక్షంగా చూడడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ విజ్ఞాన, విహార యాత్రలు పిల్లల మానసిక వికాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. దీనివల్ల పిల్లలకు ప్రత్యక్ష అనుభవం కలిగి, వారు నేర్చుకున్న విషయాలు దీర్ఘకాలంగా ఉండిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్ కుమార్, కొంకటి శ్రీవాణి, బండారి స్రవంతి, విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.

